ది జడ్జిమెంట్

తిరునగరి
వెంకట నారాయణ మూర్తి

సుందరరామయ్యగారు రిటైరైయింతర్వాత ఆధ్యాత్మిక ధోరణిలో పడిపోయారు. తెల్లవారుఝామునే లేవటం. కాలకృత్యాలు తీర్చుకుని మార్నింగ్ వాక్‌కు వెళ్లడం ఏడయ్యేసరికి యింటికొచ్చి కాఫీ త్రాగి మళ్లీ అలా బయల్దేరి రామాలయానికి వెళ్లి కాసేపు కూర్చుని పదిగంటల కల్లా యిల్లుజేరి పేపర్ మొదటి పేజీనుంచీ చివరి పేజీవరకూ చదివేసే సరికి ఒంటిగంటవుతుంది. అంతలో కోడలు భోజనానికి పిలుస్తుంది. ఆ యింటిలో కూడా ఆయన్ను జడ్జిగానే చూస్తారు రిటైరైనా అంత మర్యాదతోటి కొడుకులూ కూతుళ్లూనూ. అలాగే కోడళ్లు కూడా మామగారంటే భయంగా వుంటారు. ఆయనదంతటి గంభీరమైన విగ్రహం. ఆ కంఠంలో గంభీరత ఎటువంటి వాళ్లనైనా కట్టి నిలబెడుతుంది.

ఆ రోజు ఆదివారం ఉదయం పదిగంటలౌతుంది.

'నమస్కారమండీ' అన్నమాటతో పేపర్‌లోంచి తల పైకెత్తారు సుందరరామయ్యగారు.

"నమస్కారం; ఎవరండీ మీరూ..." అన్నారు.

"నేను ప్రక్కవీధిలో వుంటున్నానండీ, నాపేరు రాఘవరావు" అన్నారు ఆ వచ్చినాయన.

"ఏవోయ్ ఓ కుర్చీపంపు" అన్న కేక వింటూనే తెచ్చివేసింది శ్రీమతి శాంతమ్మగారు. "కూర్చోండి ముందు" అన్నారు.

ఆయన కూర్చున్నాక.

"యిప్పుడు చెప్పండి ఏం పనిమీదవచ్చారు."

"నేను ప్రక్కవీధిలో వుంటున్నానని చెప్పాను కదండీ, నేనొక స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్నాను. టీచర్‌నేగానీ టీచర్‌గా నావిధి పిల్లలను క్రమశిక్షణలో వుంచడమే అయినా నా పిల్లల విషయంలో ఆ క్రమశిక్షణ పాటించలేకపోయానండీ. మా పెద్దమ్మాయి సుశీల తల్లిలేని బిడ్డ. మీ పెద్దమనుమడు రాజేష్ చదువుతున్న కాలేజీలోనే చదువుతోంది బి. ఏ. మొదటి సంవత్సరం."

'ఆహా... మావాడేమైనా ఏడిపిస్తున్నాడా మీ అమ్మాయిని' అనుమానంగా అడిగారు.

'లేదండీ అలా అయితే ఏదో మందలించితే సరిపోయేది. మీ మనుమడుగారుకూడా అదే కాలేజీలో బికాం ఫైనల్ చదువుతున్నారు కదండీ. ఎలాగో మా అమ్మాయి మీ అబ్బాయి ప్రేమలో పడ్డారు అంతటితో ఆగక తొందరపడ్డారు. ఆడపిల్ల కదా మా అమ్మాయిదికూడా తప్పే నేను కాదనను. నేను ఆడపిల్ల తండ్రిగా మీ అబ్బాయి రఘువీర్‌గారి భార్య శిలాగార్ని ఎంతగా అర్థించినా నా కూతురికి న్యాయం చేయడానికి ఒప్పుకోలేదు. అందుకే తమరు జడ్జిగా ఎందరికో న్యాయం జేసివుంటారు మా అమ్మాయి బ్రతుకుకు న్యాయం జేయాలి.

ఆడపిల్ల తండ్రిగా మీ కాళ్లు పట్టుకొంటున్నాను... మీరు ఎన్నో కుటుంబాలు బజార్న పడకుండా నిలబెట్టివుంటారు. నా బిడ్డ బ్రతుకు బండలుకాకుండా చూడండి. యిపుడు మా అమ్మాయి మామూలు మనిషికూడా కాదు. మీరు న్యాయం చెయ్యలేకపోతే అమ్మాయికింత విషంపెట్టి నేను యింత తీసుకుని ప్రాణాలు తీసుకుంటాం. ఆ తర్వాత మీ దయ ఎలా వుంటుందో అలా నిర్ణయించండి...' సుందరరామయ్యగారి చేతులు పట్టుకుని అంటుంటే ఆయన కళ్లంట నీళ్లు కారిపోతున్నాయి.

సుందరరామయ్యగారి హృదయం ఆర్ద్రమయింది. ఆ తండ్రి ఆవేదనకు, ఒక ప్రక్క మనవడు చేసిన దౌర్భాగ్యపు పనికి గుండె భగ్గుమంటోందికూడా.

"మీరేం కగారుపడకండి రాఘవరావుగారూ, మావాడు యిలాటి పని జేసినందుకు నాకూ తలవంపులుగానే వుంది. మీ అమ్మాయి ఏ అఘాయిత్యానికీ తలపెట్టకండా చూడండి. మీరు మళ్లీ వచ్చే బుధవారం కన్పించండి" అన్నారు.

"వెళ్లొస్తాను సార్ నమస్కారం" అంటూ చేతులెత్తి నమస్కరించి వెళ్లిపోయాడు.

* * *

సుందరామయ్యగారు ఆ విషయాన్ని సీరియస్‌గానే తీసుకున్నారు. శాంతమ్మగారితో ఆ రోజు రాత్రి ఈ మాట చెప్పారు. ఆమె ఎంత మాత్రం మనవాడిదే తప్పు అంటే ఒప్పుకోలేదు. ఆ పిల్లే మనవాడి వెంటపడి వుంటుంది. మీరెప్పుడైనా చూశారా మనవాడలా ప్రవర్తించడం? మీరేదో ఆ అమ్మాయిని సమర్థించేలా వున్నారు, కానీ ఏవండోయ్

జడ్జిగారూ, ఆ అమ్మాయిని నా మనవడికి కట్టబెట్టాలనుకుంటున్నారేమో'' అంటూ మనవడి తరఫున వకాల్తా పుచ్చుకుంది.

''రేపు బుధవారం రాఘవరావును రమ్మన్నాను. ఆ రోజు మాట్లాడదాం. ఈలోపు నీ మనవడితో కూడా మాట్లాడు ఏమంటాడో'' అనేసి ఆ విషయం అంతటితో వదిలేశారు.

* * *

బుధవారం పది గంటలకల్లా రాఘవరావు హాజరైనారు.

జడ్జిగారు యింకా హాల్లోకి రాలేదు. శాంతమ్మగారే కుర్చీ చూపించి కూర్చోమంది. అంతలో సుందరరామయ్యగారు హాల్లోకి వచ్చారు.

రాఘవరావు లేచి నమస్కరించి కూర్చున్నారు.

శాంతమ్మగారు గుర్రుగా చూసింది భర్తవంక.

''రాజేష్‌ను రమ్మనండి'' అన్నాడు సుందర రామయ్యగారు గంభీరంగా.

రాజేష్ వచ్చాడు. వెనుకే పెద్దకొడుకు రఘువీర్, కోడలు షీలా కూడా లోపలకు వచ్చి ఒక్కపక్క సోఫాలో కూచున్నారు.

''ఏమ్మా మీరేమంటారు. మీ అబ్బాయి తప్పు చేశాడని అంటున్నారు రాఘవరావుగారు. కుర్రాడి తల్లిగా తండ్రిగా మీ మాట చెప్పండి'' అని అడిగారు సుందరరామయ్యగారు కొడుకు, కోడల్ని.

కోడలు లేచి నిలబడి చెప్పడం ప్రారంభించింది. ''ఇదంతా రాఘవరావుగారు చేసిన ప్లాన్ మామగారూ. మనం హైక్లాస్ ఫామ్లీవాళ్లం. ఎలాగైనా తన కూతుర్ని మన కుటుంబంలో పడేస్తే అమ్మాయి సుఖపడుతుందని ఆయన ఎత్తువేశాడు. అంతేకానీ నా కొడుకుకు ఈ విషయంలో ఏ మాత్రం సంబంధం లేదు. మేం ఈ విషయంలో ఏమీ చెప్పదలుచుకో లేదు కూడా'' అనేసింది.

రాఘవరావుగారు పులిదెబ్బ తిన్న లేడిలా వణికి పోయాడు, తనమీద అంతటి అపనింద పడేసరికి.

సుందరామయ్యగారు కోడలు చెప్పింది విని 'నువ్వు చెప్పిందేమంత సబబుగా లేదమ్మా! మన కంటే ధనవంతులు గొప్పవాళ్లు ఊళ్లో ఎందరో వుండగా మనమే ఎందుకు కన్పించాలి రాఘవరావు గార్కి? నువ్వేమంటావురా' అంటూ కొడుకును అడిగారు.

కొడుకు రఘువీర్‌కు తండ్రి మాటంటే ఎంతో గౌరవం. లేచి నిలబడి 'నేను చెప్పేందేంలేదు డాడీ మీ మనవడినే అడగండి' అని కూర్చుండిపోయాడు.

సుందరరామయ్యగారు రాజేష్ వంక చూశారు.

''ఏం నాన్నా చెప్పు, నువ్వు తప్పు చేశావు అంటున్నారు నీవేమంటావు ఏమైనా చెప్పకోదలిస్తే చెప్పచ్చు'' అన్నారు.

రాజేష్ లేచి నిలబడ్డాడు. కానీ నోరెత్తలేదు. తల దించుకుని నిలబడ్డాడు.

''ఏంబాబూ మాట్లాడవేం? నువ్ చెప్పదలచు కున్నది ఏమీ లేదా'' అన్నారు.

''పిచ్చినాయన వాడేం చెప్తాడండీ. మీరు చిన్న పిల్లవాడిని అలా నిలదీసి అడిగేస్తే చెయ్యని తప్పు ఒప్పుకుంటాడనుకుంటున్నారేమో. నేను మాత్రం సహించేదిలేదు. నా మనవడికి టైం యివ్వండి ఆలో చించుకోడానికి. రేపు ఆదివారం రాజేష్ సమాధానం చెప్తాడు. నాలుగురోజుల వ్యవధి యివ్వండి'' అని ఆమె అడగటంతో ఆ రోజుకు ముగించారు సుందర రామయ్యగారు. రాఘవరావుగార్ని ఆదివారం అమ్మాయితో కూడా రమ్మని చెప్పి.

* * *

శాంతమ్మగారు ఆ రోజు రాత్రికి రాజేష్‌ను పిలిచింది తన గదిలోకి, సుందరరామయ్యగారు యింట్లో లేకపోవడం చూసి.

''ఏం రాజేష్ నువ్వు ఎందుకు మాట్లాడ కుండా వుండిపోయావు నేనున్నాకదురా వెర్రినాగన్నా! వాళ్లేదో ఆ అమ్మాయిని నీకు ఎలాగైనా కట్టబెట్టెయ్యాలని చూస్తున్నట్లుంది. నువ్వేం భయపడకు. ఎలాగైనా తప్పించేసే పూచీనాది. నీ గ్రాడ్యుయేషన్ అవగానే కలక్టర్‌గారమ్మాయికిచ్చి పెళ్ళి చేసేస్తాం, ఆయనే ఉద్యోగంకూడా యిప్పించు కుంటాం అంటున్నారు కాబట్టి. మన స్టేటస్‌కు తగిన సంబంధం కూడా అదయితే. ఏం ఖర్మ పట్టింది యీ స్కూలు మాస్టారిపిల్లను జేస్కోను.''

'నువ్వేం మాట్లాడకు నేను నడిపిస్తానుగా' అంటుండగా కోడలు వచ్చింది లోపలకు.

'చూడండి అత్తయ్యగారూ! మీ అబ్బాయి కూడా మామగార్ని సపోర్ట్ జేస్తున్నారు. ఎలాగైనా ఈ గొడవ నుంచీ నా కొడుకునూ మమ్మల్నీ తప్పించే బాధ్యత మీదే ఏం చేస్తారోనత్తయ్యా' అంటూ వలవలా ఏడ్చేసింది.

'ఛీ వూర్కోమ్మా నీవేం దిగులు పడకు నేనున్నాగా' అంటూ శాంతమ్మగారు ఓదార్చింది.

''ఏమోనత్తయ్యా నాకైతే భయంగానే వుంది. మీదే భారం'' అంటూ కొడుకును తీసుకునివెళ్లింది.

* * *

ఆదివారం పది కాకుండానే రాఘవరావుగారు కూతురు శాంతిని తీస్కొని వచ్చారు. పేపరు చదువు కొంటున్న సుందరరామయ్యగారు తలెత్తి చూసి వాళ్లను కూర్చోమని చెప్పారు. ఒక్కసారి శాంతిని పరికించి చూశారు.

చక్కటి ఛాయతో చూడ చక్కని రూపం శాంతిది. లంగా ఓణి వేస్కొనివుంది. మొఖంలో ఎంతో కళ వుంది. కులం తక్కువైనా రూపం తక్కువ కాదు, గుణం తక్కువకాదు. లేకపోతే యింకో అమ్మాయి అయితే ఈ పాటికీ కూర్చోమనగానే కూర్చుని వుండేది శాంతి మాత్రం తండ్రి వెనుక నిలబడే వుంది తలవంచుకొని.

రాజేష్ అని సుందరరామయ్యగారు పిలవడంతో రాజేష్, వెనుకనే తల్లి. ఆ వెనకే శాంతమ్మగారు వచ్చారు హాల్లోకి.

తండ్రి చాటున నిలబడివున్న శాంతిని చూడ గానే రాజేష్ గుండె గొంతులో కొట్టుకుంది.

శాంతికి అక్కడ నిలబడటం ఎంతో కంటక ప్రాయంగా వుంది. తను ప్రేమించింది యింత స్వతంత్రత లేనివాడినా? అని ఎంతో మధన పడుతోంది ఆమె మనసు.

శాంతమ్మగారికైతే కోపం ఆకాశానికంటింది.

రాజేష్ తల్లి షీలా మాత్రం నా కొడుకును వల్లోవేస్కొని చేసేదంతా చేసి ఎంత నంగనాచిలా నిలబడిందో అనుకుంది గుర్రుగా చూచి.

''ఏమ్మా రఘూ లేడా'' అనడిగారు కోడల్ని.

''లేరండీ ప్రొద్దుటే పనుందంటూ వెళ్లి పోయారు'' నిదానంగా చెప్పింది.

''చెప్పు రాజేష్, నీకు టైం యిమ్మని అడి గింది నీ తరఫున నానమ్మ.''

రాజేష్ ఏదో చెప్పాలని నోరు తెరవబోయి శాంతివంక చూశాడొకసారి. శాంతికూడా అదే సమయంలో రాజేష్‌వంక చూసింది ఎక్కడ తనకేమీ తెలియదని చెప్పేస్తాడోనని భయంతో. రాజేష్ కళ్లు దొంగలా చిక్కిపోయాయి. తప్పించుకోలేకపోయాడు. శాంతి కళ్లు ఎంతో బేలగా వున్నాయి. ''దేవుడే అడ్డంవచ్చినా నీకు అన్యాయం చెయ్యను శాంతీ'' అన్న తన మాటలు గుర్తుజేస్తున్నాయి ఆ కళ్లు.

ఆమె కళ్లు వర్షించడానికి సిద్ధంగా వున్నట్లు న్నాయి. రాజేష్ కళ్లు దించుకున్నాడు. మాట్లాడ

తరువు దాగివున్నది

డా॥ సి. నారాయణరెడ్డి

తరువు దాగివున్నది ప్రతి చిగురులోన
పరువు దాగివున్నది ప్రతి కదురులోన
స్వరహృదయం తెలుసుకుని మలచుకుంటె
మురళి దాగివున్నది ప్రతి వెదురులోన.

పాట మూల్గుతున్నది ప్రతి పదంలోన.
మంచి మూల్గుతున్నది ప్రతి మతంలోన.
పొగరేపే కాలంతో విసుగుపుట్టి
ప్రగతి మూల్గుతున్నది ప్రతి కణంలోన.

సినీతారలు
మీకు నచ్చే నలుగురి తారల
సెక్సు ఫోటో సెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి.నటుడి
ఫోటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులుగల డైరీ 2రూ.
కావలసినవారు M.O. చేయుండి.
వై.కె.మూర్తి.
విజయవాడ.2.

స్విఫ్ట్ ఆర్ట్స్ అపూర్వ రూపకల్పన
మంగళాక్షత కార్డులు
నవదంపతులకు శుభాశీస్సులు
తెలుగు, తమిళం, కన్నడం,
మలయాళం, హిందీ, గుజరాతీ,
మరాఠీ, పంజాబీ, ఇంగ్లీషు భాషలలో
అవసరమైనప్పుడు మీకు తెలిసిన
షాపులలో విచారించండి.
లేవంటే-తెప్పించమనండి. ఈ
కార్డులను పోస్టులో తెప్పించుకోవటం
మీకు లాభసాటి కాదు.
SA/GC/84-5

మీకు బేబి/బాబు కావాలా

ఆపరేషన్. ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష సంధ్యాదోష నివారణా నిపుణులు. * ఉచిత వివరములకు :
శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రామాలయం వీధి, తెనాలి—2. | 2వలైను, కేదారేశ్వరపేట, విజయవాడ—3.

ది జడ్జిమెంట్

కుండా వుండిపోయాడు ఏదో నిర్ణయానికి వచ్చిన వాడిలా చర చరా లోపలకు వెళ్ళిపోయాడు.

సుంద్రరామయ్యగారు తేరుకుని చూసేంతలో రాజేష్ స్కూటర్ చప్పుడు చేసుకుంటూ వెళ్ళి పోయింది.

తర్వాత షీలా మా అబ్బాయి మీ అమ్మాయితో తిరిగినట్లు ఏవైనా సాక్ష్యం వుందాండీ... అంటూ అడిగింది రాఘవరావుగార్ని...

"లేకేమమ్మా మీ అబ్బాయి అంతరాత్మను అడగండి చెప్తుంది. మీ అబ్బాయి అంతరాత్మ చెప్పేది మీరు నమ్మలేకపోతే మీ అబ్బాయి ఆ మధ్య వెళ్ళి నెల్లాళ్ళున్నపుడు మా అమ్మాయికి వ్రాసిన వుత్తరాలు చూడండి" అంటూ ఓ పది వుత్తరాల కట్ట సుందరరామయ్యగారి చేతిలో వుంచారు రాఘవరావుగారు.

ఒక్కో వుత్తరం పరిశీలనగా చూశారు సుందరరామయ్యగారు. ఆ చేతి వ్రాత రాజేష్‌దేనని చూడగానే తెల్సిపోయింది కాబట్టే చదివిన రెండు ఉత్తరాలు కోడలి చేతికందించారు. ఒక వుత్తరం శాంతమ్మగారి చేతిలో పెట్టారు· యిద్దరూ చదివి ఉత్తరాలు చింపేశారు కోపంగా. దొరికిపోయినట్లు.

సుందరరామయ్యగారికి చాలా కోపం వచ్చింది. 'ఏంచేస్తున్నారు, మీకు తలకాయలున్నాయా? యీ ఉత్తరాలు చింపేశారు. ఆ పిల్ల బ్రతుకును ఏం చేస్తారు' అంటూ హుంకరించారు. మిగిలిన వుత్తరాలు తన దగ్గరే వుంచుతూ.

తర్వాత "ఏమ్మా నువ్వేదైనా చెప్పదలుచు కున్నావా" అనడిగారు శాంతి వంక చూస్తూ.

శాంతి రెండడుగులు ముందుకేసి సుందర రామయ్యగారి కాళ్ళు చుట్టేసి వెక్కి వెక్కి ఏడ్చి సొమ్మసిల్లి పోయింది.

రాఘవరావుగారు లేచి కూతుర్ని లేపి చల్లనీళ్ళు చల్లి యింటికి తీసుకువెళ్లడానికి ఉద్యుక్తులయ్యారు.

మీరు రెండు రోజులాగి కన్పించండి. మీ అమ్మాయితో కూడా రండి. నా నిర్ణయం చెప్తాను అన్నారు.

నమస్కరించి శెలవు తీసుకున్నారు రాఘవ రావుగారు, శాంతి.

* * *

ఆ రోజు సాయంత్రం సుందరరామయ్యగారు రాజేష్ రూంలో కూర్చుని ఆ కుర్రాడి పుస్తకాలు తిరగేస్తున్నారు టేబుల్‌పై వున్నవి. వాటిలో శాంతి ఫోటో కూడా వుంది. అది తీసుకుని దగ్గర పెట్టుకున్నారు.

అంతలో వాకిట్లో షూ చప్పుడు అయింది.

రాజేష్ లోపలకు వచ్చాడు.

"ఏంటి తాతయ్యా యిలా వచ్చారు" అన్నాడు.

"కూర్చో రాజేష్, నీతోనే మాట్లాడాలని" అన్నారు.

షూ విప్పుకుంటూ తాతగారి ఎదురుగా కూర్చున్నాడు.

"ఏంటి నాయనా చెప్పు? నీకు ఆ అమ్మాయి తెలియదనే చెప్పదలుచుకున్నావా నువ్వు కూడా. వుదయం వరకూ మీ అమ్మ అలానే వాదించి నీ ఉత్తరాలు ఆ అమ్మాయి తండ్రి యిచ్చాక తలొంచుకుంది. నీ మాటేమిటో అందరిముందు చెప్పడానికి భయపడినా నాతో చెప్పు. ఆ అమ్మాయి తల్లిలేని పిల్ల. నువ్వు కాదంటే మనం రెండు నిండు ప్రాణాల్ని బలితీసుకున్నవాళ్లవౌతాము రాజేష్. నా సర్వీస్‌లో జడ్జిగా నాకు చేతనైనవరకూ నా చేతిలో వున్న అధికారంతో ఎవరికీ అన్యాయం జరగకుండానే చూశాను. ఈ ఆఖరి రోజుల్లో నీకోసం మీ అమ్మ కోసం మరి అన్యాయానికి పాలుపడుతున్నానేమో బాబూ" అన్నారు.

అప్పటికే తాతగారి గంభీరమైన మాటలకు రాజేష్ కరిగిపోయాడు. మానసికంగా ఎంతో అలసి పోయివున్న రాజేష్, "తాతయ్యా మీరెలా చెప్తే అలా చేస్తాను నేను. నాన్నకూడా యిది తెల్సినదగ్గర్నుంచీ నాతోటి అమ్మతోటి మాట్లాడ్డంలేదు. సరిగా యింట్లో కూడా వుండటంలేదు కూడా మా మొఖాలు చూడాల్సి వస్తుందేమోనని"...

"నాకుతెల్సు బాబూ, వాడు నాకొడుకు. వాడిది నా రక్తం. అందుకే వాడూ బాధపడుతున్నాడు ఎక్కడ మీరు తాకల్సి ఆ అమ్మాయినీ అర్భకతండ్రినీ పొట్టన పెట్టుకుంటారోనని. నువ్వు చిన్న పిల్లాడివి కాదుకదా కొట్టిచెప్పడానికి. నువ్వు మీ అమ్మ కొంగు పట్టుకు తిరుగుతుంటే నువ్వు మీ అమ్మా ఒక్కటే ననుకుంటున్నాడు.

అయితే ఒక్కమాట బాబూ నీకైతే ఆ అమ్మాయిని చేస్కోడానికి ఏం అభ్యంతరంలేదుగా" అని మరోసారి రెట్టించారు.

"లేదు తాతయ్యా నన్నింకా చంపకండి. ప్రేమించినపుడే తెల్సు నాకు అమ్మాయి మన కులం కాదనీ,సామాన్య కుటుంబమనీ. ప్రేమకు అడ్డురానివి పెళ్ళికి అడ్డువస్తాయనుకోలేదు ఆరోజున" అంటూ తాతగారిని చుట్టేసి ఏడ్చేశాడు రాజేష్.

సుందరరామయ్యగారు కాసేపు అలా వుండి పోయారు మనవడి వీపు నిమురుతూ.

"ఏం భయపడకు నేను అంతా సక్రమంగా చేస్తానుగా" అని ధైర్యంచెప్పి బయట కొచ్చేశారు రాజేష్ రూంలోంచీ.

* * *

మరురోజు వుదయం కొడుకును తన గదిలోకి పిల్చారు సుందరరామయ్యగారు. రఘువీర్ మాట్లాడ కండా వచ్చి కూర్చున్నాడు.

రెండో కొడుకు, మూడో కొడుకు చదువులై పోయాక పెళ్ళిళ్ళు చేసుకుని స్టేట్స్‌లో సెటిల్ అయినారు. చివరి అమ్మాయి కూడా ఢిల్లీలో వుంటోంది అల్లుడుగారు అక్కడ యింజనీరుగా చేస్తుండటంతో. ఎవరూ రఘువీర్ అంత చనువుగా తండ్రి గదిలోకి వచ్చేవాళ్ళు కాదు.

"ఏంటి నాన్నగారూ పిల్చారు" అంటూ రఘువీర్ మొదలుపెట్టాడు.

"అదేరా నీ కొడుకు రాజేష్ చేసినదానికి రేపు నా నిర్ణయం చెప్తాను రమ్మన్నానురా వాళ్లను. నీ అభిప్రాయం కూడా అడుగుదామని" అన్నారు.

"మీకు తెలియదా డాడీ నా అభిప్రాయం. ఈ వెధనను తన్ని తగలేద్దామన్నంత కోపం వచ్చింది

ఆ రోజే. ఆ అమ్మాయికి అన్యాయం జరక్కుండా మీరే నిర్ణయం తీసుకున్నా నాకేమీ అభ్యంతరంలేదు. కానీ షీలా, అమ్మా ఈ విషయంలో కాస్త మొండిగా వున్నారు నాన్నా! దానికేమాత్రం ఇష్టం లేదు, ఎలాగైనా వదిలించుకోవాలన్న ధోరణిలో వుంది దాని పద్ధతి చూస్తుంటే ...'' రాజేష్.

''అమ్మాయి సంగతి నాకొదిలేయి బాబూ ! నేను మాట్లాడే చేస్తాగా ఏం చేసినా. నీకేం అభ్యంతరంలేదు అంటే తర్వాత సంగతి నేను చూసుకుంటాను'' అన్నారు సుందరరామయ్య.

''నాకు ఎలాటి అభ్యంతరంలేదు డాడీ. నా కొడుకు మూలంగా ఒక కుటుంబం బజార్న పడుతోందంటే నేను ఎంతో బాధపడుతున్నాను మనవాడు చేసిన పనికి'' బాధపడుతూ రఘువీర్ చెప్పాడు.

''సరే బాబూ నువ్వు నిశ్చింతగా వుండు. వుదయం వాళ్లను రమ్మన్నాను. రేపు ఉదయం నువ్వు కూడా వుండు ఎటూ వెళ్లబోకు'' అని చెప్పాక.

''అలాగే ... వస్తా నాన్నగారూ'' అంటూ రఘువీర్ లేచాడు కుర్చీలోంచి.

* * *

రఘు ఆఫీస్‌కెళ్లిపోయాక సుందరరామయ్యగారు రఘువాళ్ల గదిలోకి వచ్చారు. షీలా పడుకొని వుంది. ఆ అమ్మాయి చేతిలో నవల వున్నా కళ్లు మాత్రం ఎక్కడో ఆలోచిస్తున్నాయి. పాపం పిచ్చిపిల్ల ఎంత వర్రీ అవుతోందో అనుకొంటూ కుర్చీ లాక్కుని కూర్చున్నారు.

ఆ చప్పుడుకు చటుక్కున లేచి నిలబడింది మంచం దిగి షీలా.

''మీరా మావగారూ. నేను చూడలేదు'' అంటూ సంజాయిషీ యిచ్చింది.

''ఫర్వాలేదు కూర్చోమ్మా'' అన్నారు గంభీరంగా.

''ఫర్లేదులెండి చెప్పండి'' అంది భయం భయంగానే.

''ఆదేనమ్మా రేపు ఆ అమ్మాయినీ, వాళ్ల నాన్ననూ రమ్మన్నాను కదా నా నిర్ణయం చెప్పటానికి. ఈలోపు నువ్వేమనుకుంటున్నావో కూడా జడ్జిమెంట్ యివ్వబోయేముందు జడ్జిగా కాక నీ మామగారుగా అడుగుతున్నాను చెప్పు...'' అంటూ ఆగారు.

అంత గంభీరంగా వుండే ఆయన కంఠంలో ఆ సౌమ్యతకు షీలా గుండె కరిగి నోటమాట పెగల్లేదు.

''రేపు నీకు ఆడపిల్లలు పుట్టచ్చు. నీకూతురికే అయితే యిలాటి పరిస్థితివస్తే నువ్వేంచేస్తావు చెప్పమ్మా...'' అన్నారు తనే.

ఎలాగో పెగుల్చుకొని ''నా కూతురి గొంతు పిసికి చంపేస్తాను...'' అని భళ్లున ఏడ్చేసింది అక్కడే కూలబడి చేతులతో మొఖం కప్పుకొని.

''తప్పమ్మా ఊర్కో...ఏడ్వకు. యిపుడేమైపోయిందని. నీ నిర్ణయం రెండు నిండు ప్రాణాల్ని బలి తీసుకోకుండావుండాలనేనమ్మా నా తాపత్రయం కూడా. 'నా కొడుక్కు, నా స్టేటస్‌కు తగ్గట్టు కలెక్టరుగారి అమ్మాయి సంబంధమే చేస్తాను,వాళ్లు ఛస్తే నాకేం, అంటావా నాకూ అభ్యంతరం లేదు'' అన్నారు గంభీరంగా.

''మీ యిష్టం మామగారూ ఏంచేస్తారో ! వాళ్ల మాటెలావున్నా పిచ్చివాడిలా తిరుగుతున్న రాజేష్‌ను చూస్తుంటే నా కడుపు తరుక్కుపోతోంది. ఎలాగో మీరే ఈ సమస్యకు ఒక దారి చూడండి. డబ్బు పోయినా పర్లేదు నాకీపీడ వదిలించేయండి. నా రాజేష్ మాకు దక్కుతాడా అని నాకు అనుమానం వస్తోంది. ఈ పది రోజుల్లో వాడిలో వచ్చిన మార్పు చూస్తుంటే. నా కొడుకును నాకు దక్కించండి మామయ్యా'' అంటూ బావురు మంది షీలా.

''ఏం భయపడకమ్మా నేనున్నానుగా, నామీద వదిలెయ్ అంతా నేను చూసుకుంటాను. అంతా సవ్యంగా జరుగుతుంది. రాజేష్ విషయం నాకొదిలేయి వాడిని మనిషిగా జేసే పూచీ నాది'' అని ధైర్యం చెప్పి తన గదిలోనికి వచ్చేశారు.

శాంతమ్మగారు మంచం మీద పడుకొని ఎక్కడో ఆలోచిస్తోంది.

మెల్లగా మంచం దగ్గరకొచ్చి ''ఏమిటోయ్ అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్'' అన్నారు మంచం మీద తల దగ్గర కూర్చుంటూ.

''ఏవండీ రాజేష్‌ను చూస్తున్నారా'' అన్నారు శాంతమ్మగారు.

''అవును ఏమైంది చెప్పు.''

''వాడు చూశారా యీ గొడవైం తర్వాత ఎలా తయారయ్యాడో? వేళకు తింటంలేదు ఆతిండి కూడా ఏదో మొక్కుబడిగా నాళ్లమ్మ నేను దగ్గర కూర్చుని ఎంతో బలవంతం పెడితేనే రెండుముద్దలు తింటున్నాడు. వాడికళ్లలో చూశారా అసలు కాంతి ఏమైనా వుందేమో. పది మాటలల్లో ఒక్కమాటకు సమాధానం చెప్తున్నాడు. చూస్తున్నారా !'' అంది.



''అంతా సవ్యంగానే అవుతుంది. నువ్వేం భయపడకు నీ మాట ఏమిటి చెప్పు ఆ విషయంలో'' సూటిగా అడిగారు.

''చూస్తూ చూస్తూ ఆ పిల్లని నా యింటికి తీసుకు రాలేం కదండీ, డబ్బు యిచ్చో ఏదో చేసి మనం వదలించుకుందాం ఈ పీడను'' అంది.

* * *

అనుకున్న రోజు రానే వచ్చింది.

రాఘవరావుగారి కోసం చూస్తున్నారు అంతా హాల్లో కూర్చుని.

రిక్షా ఆగింది.

యిద్దరూ రిక్షా దిగి లోపలకు వచ్చారు.

లోపలికొచ్చి సుందరరామయ్యగార్కి నమస్కరించి రాఘవరావుగారు కూర్చున్నారు. శాంతి కూర్చోకుండా తండ్రి వెనుకగా నిలబడింది.

ఆమె కళ్లు వుబ్బి వున్నాయన్నది ఒక్క రాజేష్ మాత్రమే గమనించాడు. తనవంకచూస్తుందేమోనని చూశాడు ఆమె వంక. కానీ కళ్ళెత్తి చూడనే లేదు నేల చూపులు చూస్తూ వుంది. రాజేష్ మనసు మరింత బాధపడింది ఆమె దీనంగా నిలబడివున్న తీరు చూసి. పిల్లు కాదని అడ్డం తిరిగితే రాత్రికే శాంతిని తీస్కుని ఎక్కడైనా పారిపోవడాని నిశ్చయించుకొన్నాడు ఆక్షణంలోనే. అదే తన గుండె కోతకు సరైన ఓదార్పు అనుకుంటూ.

సుందరరామయ్యగారు గొంతు సవరించుకున్నారు, జడ్జిమెంట్ యివ్వడానికి ఒక్కసారి అందరి వంకా చూస్తూ.

రాజేష్, శాంతి గుండెలు ఎంతో వేగంగా కొట్టుకున్నాయి ఏం వినబోతున్నామోనని.

షీలా, శాంతమ్మగారి మనస్సులు మాత్రం భగ్గుమంటున్నాయి, ఈయన ఏం చెయ్యబోతున్నారోనని. ఏ నిర్ణయం తీస్కున్నా ఎదురు చెప్పగల ధైర్యం కట్టుకున్న శాంతమ్మగారికే లేదు కోడలుగా షీలాకు ఎక్కడిమంచి వస్తుంది? ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి వుండాల్సిందే !

''రాఘవరావుగారూ! మీ అమ్మాయిని యిలా తీసుకురండి'' అన్నారు గంభీరంగా సుందరరామయ్యగారు.

శాంతి దగ్గరకొచ్చాక ఆ అమ్మాయి చెయ్యిని తన చేత్తో పట్టుకొని రాజేష్‌ను పిలిచి రాజేష్ చేతిలో పెట్టారు.

అనుకోని తీర్పుకు శాంతి తల్లడిల్లిపోయింది. వెంటనే సుందరరామయ్యగారి పాదాలను ముట్టుకుని నమస్కారం చేసింది. రాజేష్‌కూడా తాతగారి పాదాలకు నమస్కరించాడు.

తేటపడ్డ మనసుతో తల్లితండ్రులవంక నడిచాడు రాజేష్ శాంతి చేయి పుచ్చుకుని.

రాఘవరావుగారు సుందరరామయ్యగారి రెండు చేతులూ పుచ్చుకొని రెండు కళ్లకూ అద్దుకుంటుంటే, జడ్జిగా తను ఈ కేసుకుకూడా మంచి జడ్జిమెంట్ యిచ్చానన్న ఆనందంతో తృప్తిగా ఆయన్ను వారించారు. ★